రామదాసు కీర్తన

6-8-2020

కాపీ - ఆది

పల్లవి:

చరణములే నమ్మితి నీదివ్యచరణములే నమ్మితి చరణములే నమ్మితి

చరణము(లు):

వారధిగట్టిన వరభద్రాచల వరదా వరదా వరదా నీదివ్య చరణములే నమ్మితి

వనమున రాతిని వనితగ చేసిన చరణం చరణం చరణం నీదివ్య చరణములే నమ్మితి

పాదారవిందమే యాధారమని నేను పట్టితి పట్టితి పట్టితి నీదివ్య చరణములే నమ్మితి

వెయ్యారు విధముల కుయ్యాలించిన అయ్యా అయ్యా అయ్యా నీదివ్య చరణములే నమ్మితి

బాగుగ నన్నేలు భద్రాచల రామదాసుడ దాసుడ దాసుడ నీ దివ్య చరణములే నమ్మితి

Scanned with CamSca

6-8-2020 (Closing Keertana)

## సాళంగనాట

పెరిగినాఁడు చూడరో పెద్దహనుమంతుఁడు
పరగి నానావిద్యల బలవంతుఁడు ॥ పల్లవి ॥

రక్కసులపాలికి రణరంగశూరుఁడు
వెక్కసపుయేకాంగవీరుఁడు
దిక్కులకు సంజీవిదెచ్చిన ధీరుఁడు
అక్కజమైనట్టి యాకారుఁడు ॥ పెరిగి ॥

లలిమీరినయట్టిలావుల భీముఁడు
బలుకపికులసార్వభౌముఁడు
నెలకొన్న లంకానిర్ధూమధాముఁడు
తలంపున రామునాత్మారాముఁడు ॥ పెరిగి ॥

దేవకార్యముల దిక్కు వరేణ్యుఁడు
భావింపఁగఁ దపఃఫలపుణ్యుఁడు
శ్రీవేంకటేశ్వరు సేవాగ్రగణ్యుఁడు
సావధానుఁడు సర్వశరణ్యుఁడు ॥ పెరిగి ॥ 528